పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పీజీఆర్ఎస్ కు 121అర్జీలు



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 6 :** పీజీఆర్ఎస్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమానికి 121 వినతులు అందాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ కె.హేమలత,కె.ఆర్.ఆర్.సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి భాగస్వాములై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేసి, త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇవ్వాలని, అర్జీలను ఆడిటింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# గంజాయి నిర్మూలన అందరి బాధ్యత.





- గంజాయి నిర్మూలించిన గ్రామాల అభివృద్ధి.
- గంజాయి నిర్మూలనకు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టి కృషి.
- 8 ఎకరాల్లో గంజాయి తోటలు ధ్వంసం.
- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 6.** జిల్లాలో గంజాయి సాగు నిర్మూలించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. గంజాయిని సమూకులంగా రూపుమాపడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గంజాయి నిర్మూలనపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు నిర్మూలించిన గ్రామాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.గంజాయి సాగు విడిచిపెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యానవన తోటలు అందిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అటవీ శాఖ ఉద్యానవన శాఖ,విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న గంజాయి నిర్మూలన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ గిరిజన యువతకు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేయడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గంజాయి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వీఆర్వోలు సచివాలయం సిబ్బంది గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.గంజాయి సాగును చూసి చూడనట్టు వదిలివేస్తే జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని పేర్కొన్నారు

ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లవ్ ఎన్ఫోర్స్మెంట్ గ్రూప్).

ఐ.జి ఆర్కే రవి కృష్ణ మాట్లాడుతూ పెదబయలు మండలం పాతపాడు గ్రామంలో ఎనిమిది ఎకరాల్లో గంజాయి తోటలను ధ్వంసం చేసామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గంజాయి సాగు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గంజాయి సాగు నిర్మూలనపై గిరిజనులకు అవగాహన కల్పించాలని చెప్పారు. గంజాయి సాగువలన అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గంజాయి సాగు నిర్మూలనపై అధికారులకు దిశా నిర్దేశం చేశారని చెప్పారు.గిరిజనులకు ప్రత్యామ్నాయ పంటలు అందించడానికి అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు.గంజాయి తోటలను డ్రోన్ల ద్వారా సర్వే చేస్తున్నామని అన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు చేస్తే 1972 కాల్ సెంటర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.ఈగల్ వ్యవస్థ గంజాయి నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతుందని గంజాయి సాగును ఉక్కు పాదంతో అణిచివేస్తామని స్పష్టం చేశారు.2025 సంవత్సరంలో జిల్లాలో ఎక్కడ గంజాయి మొక్క వేయడానికి అవకాశం ఉండకూడదని అన్నారు.

జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ గంజాయి నివారణకు చేపట్టిన చర్యలను వివరించారు.

పెద్ద ఎత్తున గంజాయి కేసులను నమోదు చేస్తున్నామని చెప్పారు. మైనర్ విద్యార్థులు ఖరీదైన ద్విచక్రాల వాహనాలను నడిపితే సమాచారం అందించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఈగల్ ఎస్పీ కే.నగేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్ నందు,గిరిజన సంక్షేమ అధికారి ఎల్.రజిని, డ్వామా పిడి విద్యాసాగర్, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్మొకడిది.. సోకొకడిది

## ప్రధాని కార్యక్రమంలోని ప్రాజెక్టులన్నీ మేం తెచ్చి నవే

## నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పనులు చేసి చూపాలి

## రైల్వే జోన్, బల్క్ డ్రగ్ పార్క్, ఎన్టీపీసీ రావడం జగన్ ఘనతే

## మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 06 :**విశాఖపట్నంలో మీడియాతో సోమవారం మా ట్లాడిన వైయ స్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షు డు, మాజీ మం త్రి గుడివాడ అమర్‌నాథ్. మేం చెప్పేవాటికి జీవోలతో సహా అన్ని ఆధారాలు న్నాయి కానీ, ఆ ప్రాజెక్టులన్నీ మీరు సాధించి నట్లు బిల్డప్ ఇస్తున్నారు మంత్రి లోకేష్‌కు ద మ్ముంటే అది నిజం కాదని చెప్పగలరా,మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సవాల్ విశాఖ అ భివృద్ధిపై లోకేష్ చెప్పినవన్నీ అబద్ధాలే అవగా హన లేమితో నోటికొచ్చినట్టు మాట్లాడారు టీ. డీ.పీ ప్రభుత్వంలో ఉత్తరాంధ్రపై ఎప్పుడూ నిర్ల క్ష్యమే ఏనాడూ వారు ఉత్తరాంధ్రను పట్టించు కోలేదు,ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది మా ప్రభుత్వం,ఆ అంశంపై బహిరంగ చర్చకు మేం సిద్ధం ,ప్రెస్‌మీట్‌లో తేల్చి చెప్పిన గుడివాడ అమర్‌నాథ్,ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 8న విశాఖపట్నంలో భూమి పూజ చేస్తున్న, ప్రారంభిస్తున్న ప్రాజెక్టులన్నీ గత ప్రభుత్వంలో సీఎం శ్రీ వైయస్ జగన్ చొరవతో సాధించనవని విశాఖ జిల్లా వెయస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. అయినా అవన్నీ తమ ఘనతగా ఈ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని ఆయన ఆక్షేపించా రు. టీడీపీ ప్రభుత్వం ఏనాడూ ఉత్తరాంధ్రపై దృష్టి పెట్టలేదని విశాఖలో మీడియాతో మాట్లా డిన మాజీ మంత్రి స్పష్టం చేశారు. గత వైయ స్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందిందన్న ఆయన, ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు.

ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి అమర్‌నాథ్ ఇంకా ఏమన్నారంటే.లోకేష్ అవగాహనారాహిత్యం:

%–%ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేష్, ఈ ప్రాంతం పై అవగాహన రాహిత్యంతో అర్థం లేకుండా మాట్లాడారు. ఇప్పటికీ తన శాఖపై పట్టు సాధిం చలేకపోయిన లోకేష్, గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. గత ప్రభుత్వంలో సీ.ఎం వైయస్ జగన్, ఉత్తరాంధ్రకు ఏమీ చేయలేదని ఆరోపించే ముం దు, దీర్ఘకాలం రాష్ట్రానికి సీఎంగా ఉన్న తన తండ్రి చంద్రబాబు, ఇదే ఉత్తరాంధ్రకు ఏం చేశా రో ఆత్మావలోకనం చేసుకుంటే బాగుండేది.

ఉత్తరాంధ్రలో ఇవన్నీ చేసి చూపాం: ఉత్తరాంధ్ర లో దీర్ఘకాలంగా ఉన్న ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారం కోసం రూ.700 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వాటర్ ప్రాజెక్టు తీసుకొచ్చాం. దశాబ్దా లుగా పెండింగ్‌లో ఉన్న మూలపేట పోర్టు నిర్మా ణం మొదలు పెట్టాం. విజయనగరం, పాడేరుల్లో మెడికల్ కాలేజీలు నిర్మించాం. కురుపాంలో ట్రై బల్ ఇంజినీరింగ్ కాలేజీ తీసుకొచ్చాం. సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమి పూజచేశాం.

కోర్టు కేసులను పరిష్కరించి అన్ని అనుమతు లు సాధించి ప్రతిష్టాత్మకమైన భోగాపురం ఎయి ర్‌పోర్టు నిర్మాణం మొదలు పెట్టడంతో పాటు, 2002 ఎకరాలు సమీకరించి పునరావాస పను లు కూడా పూర్తి చేయడం ఖచ్చితంగా మా ఘన తే. ఆ మొత్తం భూమికి ప్రహరీ నిర్మించాం.202 3 మేలో పనులు ప్రారంభించాం.విశాఖ అభివృ ద్ధిలో జగన్ ఘనత,గత ప్రభుత్వంలో సీ.ఎం జగ న్ చొరవ వల్లనే విశాఖలో పలు సాఫ్ట్‌వేర్ కంపె నీలు కార్యకలాపాలు ప్రారంభించాయి. ఇన్ఫోసి స్, టీసీఎస్‌తో పాటు, కన్సల్టెంట్ కంపెనీ రాండ్ స్టాండ్, హెచ్ఎస్‌బీసీ స్థానంలో బ్ల్యూఎన్ఎస్ తీసుకొచ్చి మూడు వేల మందికి ఉపాధి కల్పిం చాం.ఐటీ హిల్స్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీల ఏర్పాటు కు బీజం వేసిందే వైఎస్ఆర్ కుటుంబం. గతం లో 14 ఏళ్లు సీఎంగా ఉండి చంద్రబాబు చేసిం దేంటి,దివంగత వైఎస్సార్ హయాంలో స్టీల్ ప్లాం ట్ విస్తరణ, స్టీల్ ప్లాంట్ పెట్టుబడుల ఉపసంహ రణ నిర్ణయాన్ని అడ్డుకోవడం, బీ.హెచ్.పీ.వీ.ని బీహెచ్ఈఎల్‌లో విలీనం చేయడం, బీ.ఆర్టీ.ఎస్ రోడ్లు, ఐటీ టవర్లు, హిందుస్థాన్ షిప్‌యార్డ్‌కి ఆర్డర్లు తెచ్చి కాపాడటం.. ఇవన్నీ జరిగాయి.

విశాఖ, రుషికొండపై టూరిజం గెస్ట్‌హౌజ్ గురించి లోకేష్ పిచ్చిగా మాట్లాడారు. అదేమైనా మా సొంత నిర్మాణమా? ప్రభుత్వానిదే కదా,ఏ అవ సరం కోసమైనా వాడుకోవచ్చు కదా, ఎందుకా పిచ్చి విమర్శలు,ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవే టీకరించబోమని ప్రధాని మోదీతో నిర్దిష్ట ప్రకటన చేయించాలి. ఇంకా కర్నాటక తరహాలో ఈ ప్లాంట్ కోసం రూ.15 వేల కోట్లు సాధించాలి.

ఈ ప్రాజెక్టులన్నీ మేం తెచ్చినవే ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమంలో ఉన్న ప్రాజెక్టులన్నీ మేం తెచ్చినవే.,ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను ప్రధా నితో భూమి పూజ చేయిస్తున్నారు. ఇది గత ప్రభుత్వంలో జగన్‌గారి చొరవతో నేను పరిశ్రమ ల శాఖ మంత్రిగా తీసుకొచ్చిందే. అచ్యుతాపు రం ప్రాంతంలో ఎన్టీపీసీకి ఇచ్చిన 1300 ఎకరా లకు వయబిలిటీ లేదని చెప్పడంతో ప్రత్యామ్నా యంగా విశాఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులో వారితో చర్చించి గ్రీన్ హైడ్రోజన్ హబ్‌పై అప్పటి సీఎం జగన్, ప్రకటన చేయించి ఒప్పందం చేసు కోవడం జరిగింది.ఇందుకోసం అన్ని అనుమతు లు ఇచ్చాం. సాధించాం.గతేడాది జనవరి%–% ఫిబ్ర వరిలో భూమి పూజ చేయాలనుకున్నా, ప్రధాన మంత్రి కి సమయం కుదరలేదు. ఆ తర్వాత కోడ్. ఇది నిజం కాదా బల్క్ డ్రగ్ పార్క్ కోసం దేశంలో 17 రాష్ట్రాలు పోటీ పడితే దక్షిణ భార తదేశం నుంచి దాన్ని సాధించిన ఏకైక రాష్ట్రం ఏపీ. ఇది ఖచ్చితంగా నాటి సీఎం వైఎస్ జగన్ గారి ఘనత కాదా ఈ పరిశ్రమను మొదట కాకి నాడలో పెట్టాలనుకున్నాం, సాధ్యం కాకపోవడం తో, నక్కపల్లిలో 5వేల ఎకరాలు గుర్తించి ప్రతి పాదనలు పంపాం.రైల్వే జోన్‌కి మా ప్రభుత్వ భూములే ఇవ్వలేదని లోకేష్ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. రైల్వే శాఖకు 52 ఎకరాలు కేటాయిస్తూ, జీవీఎంసీ కమిషనర్ గత ఏడాది జనవరి 2న, ఆర్డర్ ఇచ్చారు.అంటూ ప్రెస్‌మీట్ లో దాన్ని చూపారు ఇవేవీ నిజం కావని లోకేష్ చెప్పగలరా? ఉత్తరాంధ్ర, విశాఖ అభివృద్ధికి సంబంధించి, మేమేం చేశామనే వాటిపై బహి రంగ చర్చకు సిద్ధం. మరి మీకు ఆ దమ్ముందా

అందుకే ఇకనైనా తమపై బురద చల్లడం మానా లని, వారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పనులు చేసి చూపాలని గుడివాడ అమర్‌నాథ్ తేల్చి చెప్పారు.

# డోలి మోతలు ఉండకూడదు



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 6:** గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలు ఉండకూడదని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యా రాణి అన్నారు. సోమవారం సాలూరు మండలం తోణాం పంచాయతీ లో ఆరు లక్షలతో స్థానిక తంగుడు గోవింద రాజు ఇంటినుండి వారణాశి చిన మల్లేశ్వరరావు ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఏర్పాటు కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రజలపై అభిమానంతో నియోజకవర్గానికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని ఆమె అన్నారు. గత అయిదు సంవత్సరాల నుండి ఎక్కడా రోడ్ల నిర్మాణం చేపట్టలేదన్నారు. గత ప్రభుత్వ పరిపాలన అంతా శిలాఫలకాలకే పరిమితం అయ్యిందని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదని, ఎవరైనా గుత్తేదారుడు రోడ్డు వేసాడంటే, వారికీ డబ్బులు ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ, గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఆగష్టులో గ్రామ సభ, సెప్టెంబర్ నెలలో పల్లె పండుగ కార్యక్రమం చేపట్టి వంద రోజులు పూర్తి కాకుండానే వంద రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసుకోవడం ఆనందాన్ని ఇస్తోందని మంత్రి తెలిపారు. సాలూరు మండలంలో 52 రోడ్ల నిర్మాణంలో కొన్ని త్వరలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. 18 రోడ్ల నిర్మాణానికి రూ: 54 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. పాచిపెంటలో 27 రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని,మక్కువ మండలంలో 35, మెంటాడ మండలంలో 22 రోడ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. గ్రామాల్లో రోడ్డు సదుపాయం లేక పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల సీసీ రోడ్ల నిర్మాణంలో గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. వంద రోజుల్లో వంద రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న ఘనత నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరి సహకారం వల్లే సాధ్యం అయిందని పేర్కొన్నారు. జనసేన నాయుడు తమ మెట్టవలస గ్రామానికి స్కూల్ కావాలని మంత్రిని కోరగా, వారం పది రోజుల్లో స్కూల్ నిర్మాణం పనులు మొదలు పెడతామని మంత్రి హామీ ఇచ్చారు. వైద్యం అందక గిరిజన ప్రజలు ఎవరు బాధ పడకూడదనే లక్ష్యంలో పని చేస్తున్నామని అన్నారు. సాలూరు నియోజకవర్గంలో ఎక్కడా స్కూల్ లేని గ్రామం ఉండకుండా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామానికి త్రాగు నీరుకి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరంలోగా ప్రతీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని మంత్రి వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఓ పార్వతీ, పంచాయతీ రాజ్ శాఖ డిఇ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు గోతులు పూడ్చే చర్యలు చేపట్టండి.

- రాయగడ రోడ్డు, డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాల్లో పెద్ద పెద్ద గోతులు
- గోతుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయిలి
- ఎవరైనా మృత్యువాత పడకముందే చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ ను కోరిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు

**కురుపాం / పార్వతీపురం: పెన్ పవర్,** పార్వతీపురం పట్టణ రోడ్లలో ఏర్పడిన గోతులను పూడ్చే చర్యలు చేపట్టాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేస్తారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలోని రాయగడ రోడ్డు పాత బస్టాండు మున్సిపల్ కార్యాలయం ప్రాంతాలతో పాటు పట్టణ ఫ్లైఓవర్, బైపాస్ రోడ్డు రాయగడ రోడ్డు లోని చెత్త డంపింగ్ యార్డ్, ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో రోడ్డుకు పెద్దపెద్ద గోతులు పడ్డాయన్నారు. ఆయ గోతులు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆ రోడ్ లో నిత్యం ఒడిస్సా కు రాకపోకలు సాగించే భారీ వాహనాలతో రోడ్డు రద్దీగా ఉంటుందన్నారు. ఈ తరుణంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రానున్న సంక్రాంతి పండుగ మరి రద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. లారీలు రోడ్డు గోతుల్లో దిగబడి ఊగిసలాడుతున్నాయన్నారు. లారీలు బోల్తా పడక ముందే, ఆ రోడ్డు గోతులు వద్ద జరిగే ప్రమాదాల మూలంగా ప్రజలు మృత్యువాత పడకముందే రోడ్డు గోతులకు మరమ్మత్తులు చేపట్టే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు మరమ్మతు పనులకు ఆదేశిస్తామన్నారు.

